

వైవీయూ స్కాలర్లు జాతీయ సంస్థలతో పోటీపడాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విశ్వవిద్యాలయ స్కాలర్లు పరిశోధనల్లో కేంద్ర విద్యా సంస్థలతో పోటీ పడాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థుల కోసం ఉపకులపతి రెండు రోజుల రీసెర్చ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్కాలర్ నాణ్యమైన పరిశోధనలను చేసి పరిశోధన పత్రాలను రూపొందించాలని చెప్పారు. ప్రతి పరిశోధక విద్యార్థి బోధన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇతర విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల పరస్పర సహకారంతో జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో భాగస్వామ్యం వహించాలన్నారు. ప్రతివారం చివరి రెండు రోజులు లెక్చర్ సిరీస్ ఉంటాయని వెల్లడించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. శ్రీనివాస్ కుమార్ రీసెర్చ్ డిజైన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయచంద్ర రెడ్డి, స్కాలర్లు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

- ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ

ప్రజాశక్తి - కడప అర్బన్

చేనేత కార్మికులకు ప్రతి ఏడాది రూ.25వేలు ఇచ్చే ఆర్థిక సహాయ పథకాన్ని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కడప ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా కార్యాలయంలో వీరనాల శివ నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేనేతలకు నిధులు కేటాయించకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేతపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని కోరారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన సబ్సిడీ పావల వడ్డీ రిబేట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం సీటుతో కూడిన ఇల్లు నిర్మించాలని ఇవ్వాలని అన్నారు. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సహకార సంఘాల అప్పులు రద్దు చేయాలన్నారు. గురుకుల పాఠశాల, ప్రభుత్వ స్కూలుకు ఉచితంగా ఇస్తున్న యూనిఫామ్ బట్టలు చేనేత మగ్గాలపై తయారు చేయించి బట్టలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ఓబులేసు, కొండయ్య, చౌడయ్య పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప అర్బన్

వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భి బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సభా భవన్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, డిసిహెచ్ఎస్ డాక్టర్. హిమదేవి తో కలిసి వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైందని పేర్కొన్నారు. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రతినెలా పెర్ఫార్మెన్స్ ఇండికెటర్లలో సెప్టెంబర్‌కు అన్ని పారామీటర్లలో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో జిల్లాలో వైద్య సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. ముఖ్యంగా గర్భిణుల ఆరోగ్య స్థితిపై సచివాలయ ఎఎన్ఎంలు, ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విధులకు సరిగా హాజరవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఒపిల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. గ్రామాల్లో కమ్యూనల్ డిసీజెస్ కంట్రోల్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడం, సుఖ ప్రసవాలు చేయడం, ప్రణాళికా ప్రకారం ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు, ఆయుష్మాన్ భారత్ అమలు తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయం వారీగా జన సంఖ్యను పరిగణలోకి తీసుకుని వయస్సు వారీగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. ఎఎన్ఎం ఆశ, సిహెచ్ఒలతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకుని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ముందుగా మాతృమరణాల నియంత్రణ కమిటీ సమావేశంలో సమీక్షిస్తు జిల్లాలో మాతృమరణాల రేటును జీరో శాతానికి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ డిప్యూటీ డిఎంహెచ్ఓలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల నోడల్ అధికారులు వైద్యాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ఉచిత రక్త పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

వరల్డ్ డయాబెటిక్ డే ను పురస్కరించుకుని నగరంలోని అవ్వారు ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ ఫీజుతో పాటు ఆర్.బి.ఎస్, బిపి తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అర్జున్ హాస్పిటల్ ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ అర్జున్ కుమార్ రోగులను ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా డయాబెటిక్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అర్జున్ హాస్పిటల్‌తో పాటు కడప నగరంలోని ఎస్‌బిఐ కాలనీ, ఎల్ఐసి కార్యాలయం, బిల్డప్ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం కొనసాగిందన్నారు. మాధవరం, మైదుకూరులోనూ ఉచితంగా ఆర్‌బిఎస్, బిపి తదితర వైద్య పరీక్షలు నిర్వహించమని తెలిపారు. ఏకకాలంలో ఆరు ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు 960 మంది హాజరయ్యారని వివరించారు. అర్జున్ హాస్పిటల్‌లో క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్,గైనకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, కాస్మోటిక్ గైనకాలజీ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అర్జున్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్జున్ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి -కాశినాయన : రాష్ట్రంలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని బద్వేలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మిద్దెల గ్రామపంచాయతీకి సంబంధించి రూ.38 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిద్దెల, నరసాపురం రెండు గ్రామాలకు ఒకే పంచాయతీ కార్యాలయం ఉండేదని ఇప్పుడు వేరు వేరు కార్యాలయం నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అందులో భాగంగా విద్యల గ్రామానికి ప్రత్యేకంగా పంచాయతీ కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎక్కడా అవినీతికి, అన్యాయానికి పాల్పడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మైథిలి, పిఆర్ ఎ.ఇ. పుల్లయ్య, ఎపిఒ జయరాములు, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, నర్సాపురం సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోల్‌రెడ్డి, కొండారెడ్డి, వీరావలి, రోషిరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామ్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.



భవ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బసిరెడ్డి రవీంద్రారెడ్డి

త్వరలో అధునాతన విమానయాన సేవలు

- కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పి షెల్కె నచికేత్ విశ్వనాథ్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్ హాజరయ్యారు. కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్‌కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ అండ్ ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్ తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు, న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ప్రయాణికుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించేలా ఎయిర్ పోర్టులో ఒక ప్యాసింజర్స్ సలహాల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్ పోర్టు ఎంట్రన్స్ వద్ద బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని కమిటీ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్ వెళ్ళాలంటే ఎప్పుడూ టికెట్స్ ఫుల్ అవుతున్న సందర్భాలు ఉన్నాయని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు అదనంగా ఇంకో విమాన సర్వీసును కూడా అందించేందుకు ఇండిగో ఎయిర్ లైన్స్, కేంద్ర ప్రభుత్వాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కూడా కోరుతామన్నారు. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణికుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఎస్పి నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.ఎయిర్ పోర్టు పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలతో పాటుఎయిర్ పోర్టు ఎదురుగానేషనల్ హైవే మీద వాహనాల వేగాన్ని అరికట్టే చర్యలను కూడా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్టు డిజిఎంలు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇన్‌ఛార్జి దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అవినాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

గిరిజన రైతుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకు అంబవరపు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన గిరిజన గ్రామాల రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకం ద్వారా వివిధ రకాల సబ్సిడీ యూనిట్లు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను పొందవచ్చన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ కేంద్రంలోని టెక్నికల్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా పేరు మీదుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని రూపొందించి గిరిజన ప్రాంతంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం, వ్యవసాయం రూపకల్పన చేశారు. గిరిజన గ్రామాలలో రైతులు పండించే వివిధ రకాల పంటలు, వాటి యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావాల్సిన మెలకువలను, పంటల సరళి సమగ్ర సస్యరక్షణ విధానాలను జిల్లా ఏరువాక కేంద్రం కో- ఆర్డినేటర్ కృష్ణప్రియ గిరిజన రైతులను ఉద్దేశించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శివశంకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, రమేషు, ఓబులేసు, చంద్రశేఖర్‌రెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్‌రెడ్డి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

వన్ టౌన్ సిఐగా చిన్న పెద్దయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్

వన్ టౌన్ సిఐగా చిన్న పెద్దయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. శాంతిని నెలకొల్పడంలో పోలీసులు కృషి చేస్తారని పేర్కొన్నారు.

డిజిటల్ అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

- నగదు, సెల్ ఫోన్స్, బ్యాంకు పాస్‌పుస్తకాలు స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డిజిటల్ కేసులో 12 మంది అంత ర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసినట్టు ఎస్పి నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులైన ముంబాయి, రాజస్థాన్, తెలంగాణా, కడప నుంచి ఒకొకరు, ప్రకాశం జిల్లా నుంచి ఆరుగురిని శుక్రవారం వేంపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి రూ.12.58 లక్షలు నగదు, 17 సెల్ ఫోన్లు, 13 బ్యాంకు పాస్ బుక్కులు, ఆరు చెక్కు బుక్కులు, 52 ఎటిఎం కార్డులు, 16 సిమ్ కార్డ్స్, ఆరు ఆధార్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నరసింహ, పియూష్ తేలి, రవిచంద్ర, భూపతి ప్రశాంత్, అన్నపురెడ్డి పోతురాజు, పెద్ద బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, సి.బ్రహ్మారెడ్డి, నాగేంద్ర, విష్ణువర్ధన్, సాయి నిఖిల్ కుమార్ రెడ్డి, అఖిల్ అరెస్టు చేసినట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్ల బారిన ఎవరు పడవద్దని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో డిజిటల్ అరెస్టులు అనే పదానికే తావు లేదని స్పష్టం చేశారు. ఏవైనా నేరాలు ఉంటే పోలీసులు ఇంటి వద్దకే వచ్చి అరెస్టు చేస్తారని, డిజిటల్ అరెస్టులు సైబర్ నేరగాళ్ల పన్నాగమని హెచ్చరించారు. కేసు ఛేధించడంలో ప్రతిభ చూపిన పులివెందుల డిఎస్పి మురళి, వేంపల్లి సిఐ నరసింహులు, ఎస్ఐ రంగారావు, సైబర్ క్రైమ్ సిఐ మధుసూదన రెడ్డి, ఎస్ఐ జీవన్‌రెడ్డి, సిబ్బందిని ఎస్పి అభినందించారు. సమావేశంలోఎఎస్పి ప్రకాష్ బాబు, పులివెందుల డిఎస్పి మురళి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి నచికేత్ విశ్వనాథ్

ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : పుత్తా

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

ఆలయ అభివృద్ధికి పాలక మండలి సభ్యులు పాటుపడాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని కొత్తపేట గంగమ్మ దేవస్థానం చైర్మన్, పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే పొలతల తర్వాత గంగమ్మ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. దేవస్థానానికి దాతలు కొంతమంది ముందుకు వచ్చి అభివృద్ధి చేయడం చాలా మంచి శుభ పరిణామం ఉన్నారు. ఆలయం అభివృద్ధి చెందేలా నూతన పాలకమండలి సభ్యులు కృషి చేయాలన్నారు. అంతకు మునుపు ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నూతన పాలకమండలి చైర్మన్‌గా సోమల మాధవరెడ్డి, సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జులు వేణుగోపాల్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి నాగిరెడ్డిపల్లె, చింతకొమ్మదిన్నె పిఎసిఎస్ చైర్మన్‌లు మోహన్ బాబు, శంకర్‌రెడ్డి నాయకులు భాస్కర్ రెడ్డి, రవి శంకర్‌రెడ్డి, పాలగిరి అయ్యవారు, నరసింహులు నాయుడు, విశ్వనాథరెడ్డి, ఐటిడిపి దర్బార్ బాషా, ఆలయ నిర్వహణ అధికారి మూడే కృష్ణ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో పుత్తా నరసింహారెడ్డి

ప్రజాదరణ పొందుతున్న బిఎస్ఎన్ఎల్

ప్రజాశక్తి - కడప : దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సాంకేతికపరంగా పురోభివృద్ధి సాధిస్తూ ప్రజాదరణ పొందుతుండడం అభినందనీయమని లీగల్ అవేర్నెస్ ఫర్ ఉమెన్ (లా)సంస్థ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పులికుంట ప్రమోద్‌కుమార్ రెడ్డి, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి కొనియాడారు. బిఎస్ఎన్ఎల్ వారి సౌజన్యంతో శుక్రవారం కడప కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డుల ఉచిత పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇతర నెట్వర్క్‌ల తో పోల్చి చూస్తే బిఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ధరలు సామాన్యునికి అందుబాటులో ఉన్నాయన్నారు సాంకేతికపరంగా నాడు 2జి వరకే పరిమితమైన బిఎస్ఎన్ఎల్ నేడు 4జి, 5జి స్థాయికి ఎదగడం హర్షణీయమని కడప అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి .రాఘవరెడ్డి అన్నారు. ఉచిత సిమ్ కార్డును తొలుత కడప బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏ.ఉమాదేవికి బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్లు అందించారు. న్యాయవాదులు తమను అనూహ్యంగా ఆదరించారని బిఎస్ఎన్ఎల్ ఇంజనీరు ఆకుల సుబ్బారావు చెప్పారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్లు ఎస్. మైనుద్దీన్ భాష, కె.మహేష్ , మార్కెటింగ్ ఆఫీసర్ అస్లాం న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



ఉచిత సిమ్ పంపిణీని ప్రారంభిస్తున్న రాఘవరెడ్డి

విజ్ఞాన వికాసానికి గ్రంథాలయమే వేదిక

- జిల్లా సమాచార శాఖ అధికారి బి.పద్మజ

ప్రజాశక్తి - కడప అర్బన్

గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని జిల్లా సమాచార శాఖ అధికారి బి.పద్మజ అభివర్ణించారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా సమాచార శాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అందుబాటులో ఉన్నప్పటికీ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే శక్తి ఒక్క పుస్తక పఠనానికి మాత్రమే ఉందన్నారు. సెల్‌ఫోన్లు, టీవీల్లో ఎన్నోరకాల వైవిధ్య భరితమైన సమాచారం అందుబాటులోకి వస్తున్నా, గ్రంథాలయాలు, పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు. సాయంత్రం 3.00 గంటలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్, పాటల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా షమీరు బాష, సి.మంజుల వాణి, గంగాధర్ వ్యవహరించారు. కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్, ఎం ఈ ఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, గ్రంథాలయ అధికారులు జి.రాజకుమార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఇఒ రవిశంకర్ మాట్లాడుతూ నెహ్రూ ఎక్కడికి వెళ్లినా పిల్లలను వెతికి మరి ఆప్యాయంగా పలకరించేవారన్నారు. పిల్లలన్నా, గులాబీలు అన్నా ఆయనకు అమితమైన ప్రేమ అని అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ హెడ్ మాస్టర్ శర్మ , ఉపాధ్యాయులు, గ్రంథాలయ అధికారి జె శివశంకర్ రెడ్డి, బిడిసిలు రవిశంకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మైదుకూరులో..** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మైదుకూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వారోత్సవాల ప్రారంభం సందర్భంగా భారతదేశ మొట్టమొదటి ప్రధాని అయినా నెహ్రూ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మనోహర్, సీనియర్ పాత్రికేయులు రామ్మోహన్, పాఠకులు చెన్నారెడ్డి, పొలిమేర ఓబన్న, రామ కృష్ణ, రాజు, లక్ష్మయ్య, సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **వేముల :** స్థానిక శాఖ గ్రంథాలయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వివిఆద పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 20న గ్రంథాలయ వారోత్స వాల ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు శేషారెడ్డి, వేముల మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఓబుల్‌రెడ్డి యాదవ్, మల్లికార్జునరెడ్డి, బేస్తవారిపల్లి రంగారెడ్డి, వలి, పాఠకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. కొండాపురం : స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు గంథాలయాధికారిని వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎంఇఒలు ఓబులేసు రామయ్య ముఖ్య అతిథులుగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు



కడప అర్బన్ :జెండా వందనం చేస్తున్న బి.పద్మజ

సాంకేతిక పర్యవేక్షణ అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : ఉద్యాన పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పుల పర్యవేక్షణకు నూతన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు ఎంతో అవసరమని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో మైక్రో ఇరిగేషన్ ఉద్యాన పంటలకు ఐఒటి సాంకేతికతను పరిచయం చేసే దిశగా క్రాపిన్ సంస్థ ప్రతినిధులతో వర్చువల్‌గా, ఫసల్ సంస్థ ప్రతినిధులతో నేరుగా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా క్రాపిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే మరో సంస్థ ప్రతినిధులతో విసి ద్వారా సమీక్షించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పండించే పంటలకు అవసరమైన సస్యరక్షణ పర్యవేక్షణ చర్యలను చేపట్టే నూతన డివైజ్‌కు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, నీరజ్ సాహు, వరుణ్ బానోత్ కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక ఐఒటి వ్యవసాయ సాంకేతికతను అభినందిస్తూ రైతులకు విశేషంగా ఉపయోగపడగలదని తెలిపారు. మైక్రో వెదర్ స్టేషన్స్, ఇరిగేషన్, డీసీజ్ మొదలైన పరిస్థితులను కనుగొనేందుకు జిల్లా ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ అధికారులు సాంకేతికతను రైతులకు పరిచయం చేయాలని సూచించారు.

డ్రాగా ముగిసిన నెల్లూరు, కర్నూలు మ్యాచ్

ప్రజాశక్తి - కడప : ఎసిఎ సౌత్ జోన్ అండర్-14 మల్టీ డే మెన్ క్రికెట్ టోర్నమెంట్ భాగంగా వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నెల్లూరు, కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 351 పరుగులు చేసింది. రెండు వికెట్ల నష్టానికి 51 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 84.4 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసి డిక్లేర్ ప్రకటించింది. ఆ జట్టులోని చరణ్ తేజ 108 పరుగులు (సెంచరీ) చేశాడు. రిషి 71 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని శ్రీరామ్ మూడు, సూర్య రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు ఆట ముగిసే సమయానికి 25.0 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది.



చక్రాయపేట : మాట్లాడుతున్న ఎంపిడిఓ శివారెడ్డి

పారిశుధ్య నిర్వహణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

పారిశుధ్య నిర్వహణ అందరి బాధ్యత అని ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో వెలుగు సిబ్బంది, విఓఎలకు, గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. దీనికోసం ప్రజాప్రతినిధులు, సిబ్బంది, సామాన్య ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం రెండు రోజులపాటు శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వివోఏలు పాల్గొన్నారు. **చాపాడు :** పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపిడిఓ వీరకిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పచ్చదనం, పరిశుభ్రత గురించి వెలుగు వివిఓ సంఘాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రత వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు కూడా మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ హరినాథ్, ఎఓ రామానుజం, వెలుగు సిబ్బంది, విఓఎలు పాల్గొన్నారు. **చక్రాయపేట :** గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత ఉండాలంటే అది మహిళలతోనే సాధ్యమని ఎపిఎం ఎస్తేరు రాణి పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కె. శివారెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత పై విఓఎలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అనుకుంటే సాధించినది ఏమీ లేదని పేర్కొన్నారు. ఇంటితోపాటు పరిసరాల ప్రాంతాలు శుక్రభంగా ఉన్నప్పుడే గ్రామాల్లో ఆరోగ్యకరంగా జీవించవచ్చున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఇఓ బి విజయ్ కుమార్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షులు నాగమణి, రైతు మిత్ర గంగులయ్య, సిసిలు రాజన్న, కరుణాకర్, నాగేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** గ్రీన్ అంబాసిడర్ల ద్వారా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపిడిఓకుళాయి బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **కలసపాడు :** ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు, విఓఎలకు శుక్రవారం, డ్వాక్రా మహిళలకు శుక్రవారం పారిశుధ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతతోనే ప్రజలకు స్థిర అభివృద్ధి కలుగుతుందని ఎంపిడిఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సభా భవనంలో మండలంలోని ఎస్‌హెచ్‌జి సభ్యులు, వివిఓఎస్‌లకు ఎంపిడిఓ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపిడిఓ వెంకటసుబ్బయ్య, వెలుగు ఎపిఎం ఓబులేసు పాల్గొన్నారు.



శ్రీచరణికి జాతీయ జెండాను బహూకరిస్తున్న జనసేన నాయకులు

మన రాష్ట్ర ఆణిముత్యం శ్రీచరణి

ప్రజాశక్తి- జమ్మలమడుగు

క్రికెట్ క్రీడాకారిణి శ్రీచరణి మన రాష్ట్రానికి, జిల్లాకు ఆణిముత్యమని జమ్మలమడుగు జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. గురువారం రాత్రి శ్రీ చరణిని వారి స్వగృహంలో జనసేన నేతలు కలిసి జాతీయ జెండాను, పండ్లను బహుకరించారు. ఈ సందర్భంగా నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ శ్రీచరణి జాతీయ జట్టుకు ఎంపిక కావడం, ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడం అనితర సాధ్యం అన్నారు. మనదేశ మహిళ జట్టులో మరెన్నో అద్భుతాలు సృష్టించాలని ఆకాక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ చరణి ప్రతిభను గుర్తించి కడపలో స్థలం, నగదు, ఉద్యోగం ఇవ్వడం హర్షించతగ్గ విషయం అన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని చెప్పడానికి ఇది ఒక గొప్ప నిదర్శనం అన్నారు. దేశానికి, మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చేలా బిడ్డను తీర్చి దిద్దిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు శ్రీ చరణి తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎల్. పవన్ కుమార్ పాల్గొన్నారు.

మినీ గోకులాలు పూర్తయ్యేలా చర్యలు : జెడి

ప్రజాశక్తి - ముద్దనూరు

పాడి రైతులు, గొర్రెల కాపరులకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన మినీ గోకులాలు సకాలంలో పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులు సిబ్బంది సూచించారు. ముద్దనూరు ప్రాంతీయ పశు వైద్య శాలను శుక్రవారం జెడి డాక్టర్ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి మంజూరైన మినీ గోకులాలు సకాలంలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సమయ పాలన పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు సకాలంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. .పశువులు, జీవాలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలపై పాడి రైతులు, పశు యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ వాసా శ్రీనివాస, సూర్య బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ వీర భద్రుడు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో శుక్రవారం వీరభద్రుడు ఆధ్వర్యంలో పరిశుభ్రత పచ్చదనంపై విఓఎలు, డ్వాక్రా సంఘాల మహిళలు, సిఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ఎంపిడిఓ మాట్లాడుతూ రోజూ ఇంటింటి తిరిగి చెత్త సేకరించాలని సూచించారు. తడి, పొడి చెత్త వేరుచేసి చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు .ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు స్వచ్ఛంగా ఉండేందుకు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసింహులు, ఎపిఎం అపర్ణ, ఎపిఓ గంగయ్య, హౌసింగ్ ఎఇ ప్రతాపరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇవ్వడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

పట్టణంలోని రాణివనం కాలనీలో ఉన్న మహిళలు తమకు రేషన్ షాపులో రేషన్ బియ్యం ఇవ్వడంలేదని శుక్రవారం తహశీల్దార్ శోభన్ బాబుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పేర్ల శివారెడ్డి వీధిలో 11 నెంబర్ షాపులో తమకు రేషన్ తెచ్చుకోమన్నారని తెలిపారు. సదరు షాపు డీలరు నర్సారెడ్డి వద్దకు తాము రేషన్ కోసం ఎప్పుడు వెళ్ళినా షాపు మూసి ఉంటారని పేర్కొన్నారు. 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం ప్రతినెలా 7 వరకు మాత్రమే రేషన్ ఇస్తున్నారని చెప్పారు. తరువాత వెళ్ళిన వారందరికీ రేషన్ సరుకులు, బియ్యం లేవని వెనక్కి పంపిస్తున్నారని వాపోయారు. ప్రతినెలా ఇదేవిధంగా చేసి తమకు రావాల్సిన సరుకులు బ్లాకులో అమ్ముకుంటున్నారిని మహిళలు ఆరోపించారు. సదరు రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకొని, వేరొవారిని మార్చాలని కోరారు.

నేటి బాలలే రేపటి పౌరులు : జడ్జి



కడప : చిన్నారులకు కేక్ తినిపిస్తున్నజడ్జి



కలసపాడు : మాట్లాడుతున్న చిత్తారాజశేఖర్‌రెడ్డి



వేంపల్లి : విద్యార్థులతో ఉషాకిరణ్ పాఠశాల కరసప్పాండెంట్



కడప : సాయిబాబా పాఠశాలలో..

ప్రజాశక్తి - కడప

నేటి బాలలే రేపటి పౌరులని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ బాలుర వసతి గృహంలో కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్య హక్కు, నైతిక విలువలు, రాజ్యాంగం ప్రాముఖ్యత, జాతీయ జెండా, జాతీయ గీతం, రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవం మొదలగు అంశాల పట్ల అవగాహన కలిగించారు. జువెనైల్ జస్టిస్ ఆక్ట్, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, ఫోక్సో చట్టం గురించి వివరించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు.అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహం వంటగదిని, టాయిలెట్లను, మౌలిక వసతులను పరిశీలించారు. **కాశినాయన :** మండలంలోని రెడ్డి కొట్టాల ఎస్‌టి కాలనీ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నెమళ్లదిన్నె రాధిక ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ధరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **హిందుస్థాన్ పబ్లిక్ స్కూల్లో..** మండల కేంద్రంలోని నరసాపురంలో హిందుస్థాన్ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం నిర్వహించారు రెండు రోజుల నుండి ఆ పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం బాల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు **ఖాజీపేట :** మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, గ్రూప్ వన్ అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత బాలల దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. **వేంపల్లె :** నేటి విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి పట్టుకొమ్మలని ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకొని ఉషాకిరణ్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. **చైతన్య పాఠశాలలో..** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఉత్సహ బరితంగా జరిగాయి. చిన్నారులు ఫ్యాన్సీ దుస్తులు వేసుకొని పాఠశాలకు రావడంతో పాఠశాల ఆవరణం కళకళలాడింది. విద్యార్థుల ప్రసంగాలు, నృత్యాలు, స్కిట్స్, ఫ్యాన్సీ డ్రస్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టు కున్నాయి. పాఠశాల ప్రాంగణంలో పిల్లల నవ్వులతో, రంగురంగుల కార్యక్రమాలతో సందడిగా మారింది. ఆయా కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అందజేశారు.

దేశ మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గొప్ప నవ భారత నిర్మాతనని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెహ్రూ పుట్టిన రోజు సంధర్భంగా స్థానిక నారాయణ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం వేడుకలకు తులసిరెడ్డితోపాటు పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై నెహ్రూ చిత్ర పటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయా రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు తులసిరెడ్డి, ధృవకుమార్ రెడ్డి బహు మతులు ప్రదానం చేశారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా పీర్‌లు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, బండారు వెంకటేష్, ఎఇఓ వెంకట్రామిరెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** బాలల దినోత్సవం సందర్భంగా చాపాడు జడ్‌పి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో రూరల్ సిఐ శివశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. . ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చూడాలన్నారు. ఏ అంశంపై శ్రద్ధ ఉంటే దానికే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్‌ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ క్రీడా పరంగా శ్రీ చరణిని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహు మతు లు అందజేశారు. ఎంఇఓ రవిశంకర్, వంశీకృష్ణ హెచ్‌ఎం వెంకటలక్ష్మి ఉపాధ్యాయులు శీను, శ్యాం సుంద ర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు చిత్రాల శ్రీనివాసులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీ భార్గవి విద్యా మందిరం ప్రయివేటు పాఠశాలలో కరెస్పాండెంట్ నల్లబల్లె కిషోర్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రాజశేఖర్ చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. **పులివెందుల రూరల్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట నాయుడు, ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, అంగడి నాగేంద్ర, కె.వి. నాయుడు, సరోజ వాణి, రాజశేఖర్ రెడ్డి, సూరుడు నాయక్, విజయలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాబ్, శ్రీనివాసులు, బాలయ్య పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె:** స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవ సందర్భంగా శుక్రవారం నెహ్రూ చిత్రపటానికి ఎంఇఓలు సుబ్బారాయుడు, రమాదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నాడు ప్రారంభించినారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.ఇబ్రాహీం పాఠకులు పాల్గొన్నారు. **కడప :** పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ అన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం విద్యుత్ భవన్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ కడప పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ సేవలను స్మరించు కుంటూ పుష్పాంజలి అర్పించారు. **ముద్దనూరు :** స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబశివారెడ్డి ఆధ్వర్య ంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి సిఐ దస్తగిరి, ఎంఇఓ నాగేశ్వర నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంజీవప్ప ,ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. **కడప అర్బన్ :** నగరంలోని నాగార్జున మోడల్ స్కూల్, రామరాజుపల్లెలోనే నాగార్జున మోడల్ స్కూలులో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి హాజరయ్యారు. నేతాజీ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

సాయిబాబా విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి, సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎం.వి. సాయి సుధీర్ కుమార్ రెడ్డి బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

గురుకుల్ విద్యాపీఠ ఇంగ్లీష్ మీడియం హై స్కూలులో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ఎ. వెంకటేశ్వర్లు ప్రసంగించారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో సీఈవో ఎ.ఎల్. వివేకానంద, డైరెక్టర్ ఏ వీర కుమారి, డి పల్లవి, ఏడి చంద్రమోహన్, వాణి పాల్గొన్నారు.



కాశినాయన: క్లాస్ టీచర్ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థి



ఖాజీపేట : కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీచర్లు



కడప : మాట్లాడుతున్న గురుకుల్ విద్యాపీఠ్ కరస్పాండెంట్



కడప : నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కరస్పాండెంట్

బాలికల చేతిలోనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-వేముల

బాలికల చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని సిడిపిఓ వి. సునీత పేర్కొన్నారు. వి.కొత్తపల్లి పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో 'ఆడపిల్లను రక్షించు.. చదివుంచు' కార్యక్రమంలో భాగంగా బాలికలే దేశ భవిష్యత్ అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఆడ పిల్లలు పుట్టినప్పటి నుంచి కష్టాలు పడుతూన ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా పేదరికం వల్ల చదువును మధ్యలో డ్రాప్ ఔట్‌గా మారుతూ తల్లిదండ్రులతో కలిసి కూలీ పనులు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మరికొందరు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులతోనూ చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీని వల్ల ఆడపిల్లల అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 1000 మంది మగ పిల్లలకు గాను 918 నిష్పత్తి ఉందని చెప్పారు. దీని వల్ల సమతుల్యత దెబ్బతిని కుటుంబ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని పేర్కొన్నారు. పిల్లల రక్షణ, సంరక్షణ సరిగ్గా లేక సంఘ విద్రోహకంగా పరిస్థితులు సంభవిస్తాయని తెలిపారు. దీనికి పరిష్కారంగా బాలిక విద్యను ప్రోత్సహించడం, ఆడపిల్లలను కనేందుకు ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం, పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ద్వారా పిల్లలకు రక్షణ కల్పిస్తుందని చెప్పారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా అనాథలైన పిల్లలకు చదువు కొనసాగించడానికి నెలకు రూ. 4 వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తోందని, మిషన్ శక్తి కింద వన్ స్టాప్ సెంటర్, శక్తి సదన్‌ను ఏర్పాటు చేసి ఆపదలో, నిర్భాగ్య దిశలో ఉన్న మహిళలకు ఆసరా కల్పిస్తుందని చెప్పారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098, విమెన్ హెల్ప్ లైన్ నెంబర్181ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎఎస్‌ఐ రవి మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల కట్టుదిట్టమైన చట్టాలు ఉన్నాయని, బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని వివరించారు. ఎపిఎం ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలకు కూడా హక్కులు ఉన్నాయని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తల్లి దండ్రులు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్‌స్టిట్యూషన్ ప్రతిరూప మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం కింద అనాథలైన పిల్లల చదువు కోసం ప్రతి నెలా రూ. 4 వేల స్కాలర్షిప్ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎం.రఫీక్ జాన్‌ఐ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హసీనా, హెల్త్ సూపర్ వైజర్ విజయ లక్ష్మి, ఎఎన్‌ఎం సుగుణమ్మ, ఆశా కార్యకర్తలు దేవి, నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు కుమారి, కేశవ లక్ష్మి, అంగన్వాడీ సహాయకురాలు, శివ కృష్ణ కుమారి, రమాదేవి, రాణి గ్రామస్తులు పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు సిడిపిఓ శాంతమ్మ.శుక్రవారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వారి ఆదేశానుసారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నందు మండల స్థాయి బేటి బచావో బేటి పడావో, బాల్యవివాహాల నివారణ , బాలల రక్షణపై చైతన్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, బాలల రక్షణ ప్రాధాన్యత చట్టపరమైన నిబంధనలు ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేశారు. అనంతరం ఎంపిడిఓ కుళాయి బాబు మహిళా సాధికారత, డాక్టర్స్ డే ఆరోగ్య పరమైన అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు రాఘవేంద్ర, కవిత, ఐసిడిఎస్ సిబ్బంది సునీత, పద్మిని ప్రసన్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, లక్ష్మీదేవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త కోసం భార్య బైఠాయింపు

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

తనకు భర్త కావాలంటూ ఓ మహిళ భర్త ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలియజేసిన సంఘటన శుక్రవారం ప్రొద్దుటూరులో చోటుచేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. ప్రొద్దుటూరుకు చెందిన మధుసూదన్‌కు బద్వేల్‌కు చెందిన వెంకట దామినికి పెద్దలు జూన్ 8న వివాహం చేశారు. తాళి కట్టిన గంట వ్యవధిలోనే పెళ్లి కుమారుడు మధుసూదన్ విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని ఆసుపత్రిలో చికిత్స చేయించారు. భర్త ఆత్మహత్యాయత్నం ఎందుకు చేసుకున్నాడో కుటుంబ సభ్యులు తెలుపలేదని ఆమె పేర్కొన్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేసుకొని తనను కాపురానికి తీసుకెళ్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తీసుకెళ్లలేదని బాధితురాలి తల్లిదండ్రులు తెలిపారు. తాము ఐదు రోజుల కిందట ప్రొద్దుటూరుకు వచ్చామని, ఇక్కడ పోలీసుస్టేషన్లు, లాయర్ల వద్దకు తిప్పుతున్నారే తప్ప న్యాయం చేయలేని ఆవేదన వ్యక్తం చేశారు. మధుసూదన్ ఇంటి వద్దకు వచ్చినా అతని తల్లిదండ్రులు తలుపులు వేసి దాడికి పాల్పడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



భర్త ఇంటి ముందు తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలియజేస్తున్న బాధితురాలు

ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వేంపల్లెలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోట్ల మంది ప్రజలు రోడ్డు మీదికి వచ్చి ఎండ గట్టే ప్రయత్నం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశలలను మంజూరు చేయడంతో పాటు 5 కళాశాలలో అడ్మిషన్లు చేశారని చెప్పారు. ప్రజలకు పనికి వచ్చే అన్ని రకాల పనులను భ్రష్టు పట్టిస్తున్నారని చెప్పారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ప్రజలు ఉచిత వైద్యం చేసుకొనే పరిస్థితి లేదన్నారు. బకాయిలు చెల్లించకన పోవడంతో వైద్యం అందించడం లేదని చెప్పారు. . అన్నదాత సుఖీభవ కింద ఏడాది రూ.20 వేలు ఇస్తానని హమీ ఇచ్చి ఏడాదిన్నర కావస్తున్న కేవలం రూ 5 వేలు ఇచ్చారని చెప్పారు. మహిళలకు నెలకు రూ. 1500, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని చెప్పారు. జిల్లాలో బిజెపికి కార్యకర్త కానీ, నాయకుడు కానీ ఒక్కరూ లేరని వాపోయారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనించాలని కోరారు.

నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల

పెన్షన్ల సమస్యలపై నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 17న ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమానికి పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపి పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కడప జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, నాయకులు గఫూర్ పాల్గొన్నారు.